

## డ్రంకెన్ డ్రైవ్ లో పలువురికి జరిమాన

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడిన తొమ్మిది మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.8,500 జరిమాన విధించినారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 29 మందికి రూ.48,200 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ వెల్లడించారు.
**– వరంగల్ వాయిస్, కాశీబుగ్గ**


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 16
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
సెప్టెంబర్ 25, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొత్త, పాత నేతలంతా ఐక్యతతో పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలంటూ అధిష్ఠానం గట్టిగా చెబుతున్నప్పటికీ తూర్పు నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కొట్టుకు చస్తున్నారు. ఒకవర్గం వారు ఇటీవల సొంత పార్టీ నేతలపైనే పోలీసులకు ఫిర్యాదు చేయడం.. వారు సదరు నాయకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి చర్యలు పార్టీ పరువును మంట గలుపుతున్నాయంటూ మరో వర్గం వారు ఏకంగా టీపీసీసీకి ఫిర్యాదు చేయడంతో రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. తమ ప్రాబల్యం కోసం సొంత పార్టీ నేతలపైనే కేసులు పెట్టడం దిగజారుడు తనానికి నిదర్శనం అంటున్నారు. కాగా ఒక వ్యక్తి నగరంలో షాడో ఎమ్మెల్యేగా చక్రం తిప్పడాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్లు జీర్ణించుకోలేక పోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టమంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికి పడిపోవడాన్ని విస్మరించరాదంటున్నారు. ఈ విషయంలో అధిష్ఠానం తగు నిర్ణయం తీసుకోవాలంటూ సూచిస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

- రెండు వర్గాలుగా విచ్చిన్నం
- ఒకరిపై ఒకరు అధిష్ఠానానికి ఫిర్యాదు
- సొంత పార్టీ నేతలపైనే పోలీస్ కేసులు
- తెరమరుగవుతున్న సీనియర్లు
- సైలెంట్ అవుతున్న అభిమానులు
- 'తూర్పు'కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు

## కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్ లు

### నమ్మొద్దంటున్న ములుగు కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నించారు. కలెక్టర్ దివాకర టీఎస్ మీటింగ్ లో ఉన్నారని, అర్జెంట్ గా డబ్బులు కావాలంటూ 998886747021ఉజ్బెకిస్తాన్ నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరాడు. ఈ మెసేజ్ లను పలువురికి పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి అంటూ తెలిపారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.
**– వరంగల్ వాయిస్, ములుగు**



2లో..


## విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి
- గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాల సందర్శన



8లో..


## బల్దియా సిగలో మరో మణిహారం

- నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో ఎక్సలెన్స్ సర్టిఫికేట్
- హర్షం వ్యక్తం చేసిన మేయర్ సుధారాణి

# హస్తం.. అస్తవ్యస్తం




- రెండు వర్గాలుగా విచ్ఛిన్నం
- ఒకరిపై ఒకరు అధిష్ఠానానికి ఫిర్యాదు
- సొంత పార్టీ నేతలపైనే పోలీస్ కేసులు
- తెరమరుగవుతున్న సీనియర్లు
- సైలెంట్ అవుతున్న అభిమానులు
- 'తూర్పు'కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకుల్లో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీ రెండు ముక్కలుగా విడిపోయి ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒకరిపై ఒకరు దూషనలకు దిగితూ ఆదిపత్యాన్ని చాటుకుంటున్నారు. సొంత పార్టీ నాయకులపైనే కేసులు పెడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారు. మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారిని అందలం ఎక్కిస్తూ నిజమైన కాంగ్రెస్ వాదులను అణగదొక్కుతున్నారు. దీంతో జీవిత కాలంగా హస్తాన్ని నమ్ముకున్న అనేక మంది సీనియర్ నేతలు నేడు పార్టీ దూరమవుతున్నారు. పార్టీ కోసం పరోక్షంగా పనిచేసేవారు సైలెంట్ అయిపోతున్నారు. దీంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఎటు వెళ్లాలో తేల్చుకోలేక తికమక పడుతున్నారు. అయితే మంత్రి సురేఖ మాత్రం తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.



## సారయ్య రాకతో..

మాస్ లీడర్ గా పేరున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తూర్పు రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కాయి. సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిలకు ఏమాత్రం ఇష్టం లేదు. అయినప్పటికీ అధిష్ఠానం సారయ్యకు రెడ్ కార్పెట్ కప్పడంతో కొండా దంపతులు దానిని జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో అవకాశం దొరికినపుడల్లా సారయ్యపై ప్రత్యక్షంగా, పరోక్షంగా విమర్శలు చేస్తూనే ఉన్నారు. నెల రోజుల క్రితం గోపాల స్వామి గుడి రోడ్డులో చిరు వ్యాపారుల పరామర్శ సమయంలో సారయ్యపై కొండా మురళి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. దమ్ముంటే రాజీనామా చేసి పార్టీలోకి రావాలంటూ చేసిన వాఖ్యలు పెద్ద దుమారమే లేపాయి.

## పోటోపోటీగా..

టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసేందుకు వారం రోజుల క్రితం మంత్రి సురేఖ, కొండా మురళఇ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. గాంధీ భవన్ లో మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య వర్గానికి చెందిన కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షిని గాంధీ భవన్ లో కలిసి అభినందనలు తెలియజేశారు. అధిష్ఠానం పాత, కొత్త నేతలంతా కలిసి కట్టుగా పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలని సూచిస్తున్నప్పటికీ పార్టీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి పోటా పోటీగా హైదరాబాద్ తరలి వెళ్లడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## ఇష్టారాజ్యం..

తూర్పు కాంగ్రెస్ లో ఒకరి మాట ఒకరు వినే పరిస్థితి లేదు. ఎవరికి వారే ఇష్టాతిరీతిగా వ్యవహరిస్తున్నారు. పత్రికా సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఏస్తాం.. తీస్తాం అంటూ ప్రకటనలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కొండా సురేఖ గెలుపులో కీలక పాత్ర పోషించారు. దీనిని జీర్ణించుకోలేని అప్పటి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పై తీవ్ర విమర్శలు చేయడంతోపాటు భయభ్రాంతులకు గురి చేశారు. అవేమీ పట్టించుకోకుండా సురేఖ గెలుపులో గుండేటి నరేందర్ తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించారు. అయినప్పటికీ కాంగ్రెస్ లో గుండేటికి తగిన ప్రాధాన్యం లభించలేదు. దీంతో తూర్పులో ఆశించిన మేర అభివృద్ధి జరగడం లేదని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పట్టించుకునేవారే కరువయ్యారంటూ ఆయన చేసిన వాఖ్యలు కాంగ్రెస్ లో మంటలు రాజేశాయి. మంత్రి కొండా సురేఖ వర్గానికి చెందిన పలువురు గుండేటి వాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ మైనార్టీ నేత ఎండి అయూబ్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, బీసీ సెల్ నాయకులు మడిపల్లి కృష్ణ గౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గుండేటి నరేందర్ పై విమర్శలు గుప్పించారు. దీంతో పార్టీలో ఎవరు ఏమి చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

## డివిజన్ అధ్యక్షుడిపైనే కేసు..

ఎల్బీ నగర్ లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన ఘర్షన నేపథ్యంలో 21వ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ పైనే సొంత పార్టీ నేతలు కేసు పెట్టడం వివాదాస్పదమైంది. ఇంతేజార్ గంజ్ పోలీసులు సందీప్ ను స్టేషన్ కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై సీనియర్ నాయకులు మండి పడుతున్నారు. కాగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు కార్పొరేటర్లు గుండేటి నరేందర్, పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గోరంటల రాజు, జన్ను రవి తదితరలు కాశిబుగ్గలోని సందీప్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.  అరెస్టుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విషయాన్ని ఫోన్ ద్వారా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. సందీప్ కు తగిన న్యాయం జరిగేలా చూస్తామంటూ హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి
- గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాల సందర్శన



**వరంగల్ వాయిస్, ములుగు :** వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ తో కలసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క చదువు ఎలా సాగుతోందంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా ఉంది, వసతి, సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అంటూ వార్డను అడిగారు. అనంతరం విద్యార్థినిలతో కలసి కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ అల్పాహారం చేశారు. ఉప్మా బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. హాస్టల్లో ఉన్న  ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని సూచించగా దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం సమీపంలోని షెడ్యుల్ కులముల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినిలు  భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రికి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్  (డైనింగ్ హాల్) ను నిర్మించాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డీవీహెచ్ఓ కొమురయ్య, డీడబ్ల్యూఓ ఇంచార్జ్ శిరీష, డీపీఓ దేవ్ రాజ్, ఎంపీడీఓ రామకృష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐటీడీఓఎస్ఓ రాజ్ కుమార్, ఎంపీఓ రహీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండల కేంద్రంలోని సబ్ సెంటర్ లో బుధవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలకు, తక్కువ బరువున్న పిల్లలకు పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.జ్యోతి పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజ్ కుమార్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి,  అంగన్వాడి టీచర్ ఎన్. అనిత, డి.సంపూర్ణ, డి.కళావతి, డి.వినోద, ఆశ వర్కర్లు ఎస్.శారద, డి.సునీత, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి పార్థివ దేహం అప్పగింత

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోన్ రెడ్డి ఆయిల్ రెడ్డి (85) బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు రామ్మోహన్ రెడ్డి, భార్య ఉపేంద్ర, కుటుంబ సభ్యులు సమాజ హితం కోరి పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, డి.రాజమౌళి, ప్రధాన కార్యదర్శి కే.శంకర్రావు యాదవ్, సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాక సభ్యులు అనంతుల కేదారి, రామచందర్, మనోహర్, చల్ల వెంకట్రెడ్డి, వీరస్వామి తదితర సామాజిక వాదులు పాల్గొన్నారు.

## బొప్పాయిలో.. గణపతి బప్పా..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో ఓ మహిళ పండ్ల దుకాణంలో కొనుగోలు చేసిన బొప్పాయిలో గణపతి ఆకారం దర్శనమిచ్చింది. దీంతో ఆ మహిళ భక్షి పారవశ్యంతో గణపతి ఆకార బొప్పాయి పండుకు వేద పండితులతో ఘనంగా పూజలు నిర్వహించింది. బొప్పాయి పండుకు గణపతి రూపంలో తొండం, చెవులు, చేతులు అచ్చంగా వినాయకుడి ప్రతిమను తలపించేలా ఉండడాన్ని తెలుసుకున్న భక్తులు దర్శించుకొని భక్తిభావంతో పులకించిపోయారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం బొప్పాయి పండులో గణపతి దర్శనం ఇవ్వడంతో శుభ సూచకంగా భావించి నిత్య దైవారాధన చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.

## మహిళ కాంగ్రెస్ ఆన్ లైన్ సభ్యత్వ నమోదు

### స్టేషన్ ఘనపూర్ ముందంజ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు నియోజకవర్గంలో విజయవంతంగా చేయడం జరుగుతుందని నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ సింగపురం ఇందిర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గడపగడపకు విజయవంతం చేస్తున్నమన్నారు. జనగామ జిల్లాలోనే మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముందంజలో ఉంచుతామన్నారు. దేశంలోనే మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీనీ మహిళలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. దేశంలో బీజేపీ చేస్తున్న అరాచకాలకు నిరసిస్తూ పెద్ద ఎత్తున మహిళలు సభ్యత నమోదు కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఆడపడుచులు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని, జాతి, మత తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయంతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి వడ్లూరి మౌనిక, స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజనీ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, ఘనపూర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత జోత్స్న, ధర్మసాగర్ మండల అధ్యక్షురాలు మోటే యామిని, చిల్పూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభా, ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, చిల్పూర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు తాడగొని సుప్రియ, కొంతం కొమురమ్మ, నారగోని సరిత, కొయ్యాడ గట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ నాయక్ కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి కేవ్లానాయక్ ఇటీవల మృతి చెందగా బాలాజీ తండాలో కేవ్లానాయక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి, శంకర్ నాయక్ కుటుంబ సభ్యులను మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో యాదవ రెడ్డితో పాటు నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, దేశ బోయిన ముత్యాలు, మదనతుర్తి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మల్లయ్య, గంజి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి, గుగులోతు రవి, ఉప్పలయ్య, నిదనపల్లి ప్రవీణ్, జగన్, పిట్టల మురళి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల ప్రతుల దహనం

### జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు కార్మిక కోడ్ లకు నిరసనగా బుధవారం సీఐటీయూసీ ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే ను నిర్వహించారు. బ్లాక్ డేలో భాగంగా హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ముందు నాలుగు కార్మిక కోడ్ల ప్రతులను దహనం చేశారు. కార్మిక కోడులను రద్దు చేయాలని కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్ 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్ హెచ్ కోడ్, సామాజిక భద్రతా



కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్ లను పార్లమెంట్ లో ఆమోదించదని, వాటిని వెంటనే రద్దుచేసి అంతకు ముందు ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడులను తెచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని మండిపడ్డారు. వాటివల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని, పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముకాసిందని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోర్టులను రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బీజేపీ ప్రభుత్వం లెక్కచేయలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్ల అశోక్, బొల్లరపు సంపత్, రజిత, నాయకులు ఏ.యాకయ్య, ఏ మల్లయ్య, మంద మల్లేశం, కారు ఉపేందర్, సంపత్, వెంకట్, డి.భాను నాయక్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు, సమితి సభ్యులు గుంటి రాజేందర్, ఆర్.పూర్ణచందర్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించాలి

### అనురాగ్ సొసైటీ చైర్ పర్సన్ అనితా రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి బుధవారం హనుమకొండ, ఎన్జీవో కాలనీ రోడ్డులోని వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ స్కూల్ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్,యు మేనుషురల్ హైజినిన్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ఉండాలి అనే అంశాలను వివరించారు. పాఠశాల చైర్మన్ వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని, పిల్లలు చెప్పేది వినాలని, పిల్లలను గొప్పగా పెంచడం కాదని, మంచి విలువలతో పెంచాలన్నారు. అతి గారాబం చేయవద్దని పాఠశాల అంటే విద్య మాత్రమే నేర్పించడం కాదని, మంచి నడవడిక, క్రమశిక్షణ, మంచి విలువలు నేర్పించి దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. నెలసరి సమయంలో పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ చేశారు. ఇవన్నీ కూడా మాట్లాడుకునే అంశాలని ముందు తల్లి దండ్రులు, పిల్లలు గుర్తించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు ఓపికతో సమాధానాలను డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, శ్రీనివాస్, టీచర్స్, పేరెంట్స్, పిల్లలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి యూటీఎఫ్ వినతి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సమస్యలకు నిలయాలుగా మారిన గురుకుల విద్యాలయాల బాగు కోసం-గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ పోరాటంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మురలీకృష్ణ మాట్లాడుతూ అశాస్త్రీయ పని వేళలు సవరించాలని, మెస్ ఛార్జీలను పెంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేర్ టేకర్, వార్డెన్ పోస్టులు ప్రత్యేకంగా నియమించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు మినహాయించాలని, 317సమస్యలను పరిష్కరించాలని, పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి వెంకన్న, నాయకులు రఫీ, చైతన్య, యాకయ్య, రాయలు, శేఖర్, జనార్దన్, యాకూబ్, చిరంజీవి, రాకేష్, లక్మయ్య, రవీందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు, న్యూ శాయంపేటలో నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం తొలుత ఈ భవన స్థలానికి, నిర్మాణానికి కృషి చేసి మరణించిన అంకేశ్వరపు వెంకటమల్లుకు రెండు నిముషాలు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుందన్నారు. మాల పరిచయ వేదిక భవన అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులను కేటాయిస్తామని తెలిపారు. అందరూ ఒకే చోట కలుసుకునే ఇలాంటి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారం ఉంటాయని పేర్కొన్నారు. భవన పరిసర ప్రాంతాల్లో ఉన్న భయానక పరిస్థితిలపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మాల మహానాడు జాతి ఐక్యతకు జాతి ముద్దు బిడ్డలలందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుందన్నారు. నా ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షలు, భవన అభివృద్ధి పనులకు నా సొంత నిధులతో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ భవనాన్ని సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మాల జాతి బిడ్డలకు వసతి, వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చాలా దోహదపడుతుందన్నారు. గత కొద్ది ఏళ్లుగా ఈ భవన నిర్మాణానికి, తదితర అంశాలకు కృషిచేసిన ప్రతి ఒక్క మాల జాతి బిడ్డకు తన కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజులను ఘనంగా సన్మానించారు. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాల కులస్తుల పెద్దలు ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ ఆచార్య బన్న ఐలయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామెర నరసయ్య, మాలమహనాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, నరసయ్యతో పాటు మాల కులస్తుల సంఘ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 25, సెప్టెంబర్ 2024
www.warangalvoice.net

# రోహిణి హాస్పిటల్ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** 33ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న రోహిణి యాజమాన్యాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని రోహిణి దవాఖాన సుందరీకరణ అనంతరం ఏర్పాటు చేసిన పునః ప్రారంభం కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రోహిణి హాస్పిటల్ యాజమాన్యం వైద్య వృత్తితో పాటు చాలా మందికి ఉపాధి కల్పించడం హర్షనీయమని అన్నారు. రోహిణి హాస్పిటల్ పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యంతో అందుబాటులో ఉండాలని కోరారు.




చిన్నతనంలో రోహిణి హాస్పిటల్ కు ఎమ్మెల్యేకు ఉన్న అనుబంధాన్ని వ్యక్త పరిచారు. వైద్యులు అనుకోని పరిణామాల వలన పొరపాట్లు జరుగుతాయి తప్పా కావాలని వృత్తిని అగౌరవ పరుచుకోరని అన్నారు. గతంలో విద్యుత్తు ప్రమాదంలో జరిగిన ఘటనకు అనాడు విచారం వ్యక్తం చేసినపుడు చాలామంది వ్యతిరేకించారన్నారు. వైద్య సేవలలో కక్షలు, కక్ష్య సాధింపు ఉండకూడదని, అందరినీ సమానంగా చూడాలని కోరారు. రోహిణిలో వైద్య సేవల ద్వారా సీఎంఆర్ఎఫ్ బిల్లులు అంతరాయం ఉందని యాజమాన్యం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత మంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన సందర్భంగా రోహిణి యాజమాన్యం ఎమ్మెల్యే నాయినిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోహిణి హాస్పిటల్ చైర్మన్ బుచ్చి రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్ రెడ్డి, ఎండీ క్రాంతి రావు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

## జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



**వరంగల్ వాయిస్, మల్హర్ (భూపాలపల్లి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ఫ్యూరిఫైర్ అందజేత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కొనాపురం ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ బిల్డర్ నలబాల రవికుమార్ ఆర్ఓ ఫ్యూరిఫైర్ ను పాఠశాలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన బిజినెస్ రంగంలో వచ్చిన సంపాదనలో 10 శాతం డబ్బులు పేద విద్యార్థులకు సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, పీఆర్టీయూ మండల ప్రెసిడెంట్ పూజారి సురేందర్ గౌడ్ లు మాట్లాడుతూ ఫ్యూరిఫైర్ వాటర్ తాగడం వలన అనేక జబ్బులు దూరమవుతాయన్నారు. ఈ వాటర్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఆర్టీయూ జిల్లా ప్రెసిడెంట్ ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఫ్యూరిఫైర్ వాటర్ ఉంటే విద్యార్థులకు ఎలాంటి జబ్బులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యూరిఫైర్ దాత నలబాల రవికుమార్ అలాగే ఇటీవల పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఈదునూరి రవీందర్ రెడ్డి, మండల పీఆర్టీయూ అధ్యక్షుడిగా ఎన్నికైన పూజారి సురేందర్ గౌడ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ, ఉపాధ్యాయులు వీరగంటి ఆంజనేయులు, పరిపాటి సుధాకర్ రెడ్డి, మంచాల రమేష్, రవీందర్, అజాం, సుభాష్, సుష్మ, అశోక్, రవి, భాస్కర్, రాజేష్, సీఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ జాగరణ సమితి నూతన ఉత్సవ కమిటీ

## రావణసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్



**వరంగల్ వాయిస్, ములుగు :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. సుమారు 150 మంది సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికలో ఉత్సవ కమిటి అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్ యాదవ్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గండ్రకోట కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా రావణాసుర వధ కార్యక్రమాన్ని ధర్మ జాగరణ కమిటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినమని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఓడ రాజు గౌడ్, రాసమల్ల శివాజీ, గుండెబోయిన రమేష్, గాదం దేవేందర్, అనుముల సురేష్, ఎలుకతుర్తి శ్రీహరి, వజ్జే లింగన్న, ప్రధాన కార్యదర్శిలు నూనె శ్రీనాథ్, సింగరవేణి వెంకటయ్య యాదవ్, గండ్రత్ ప్రవీణ్, సహాయ కార్యదర్శులు రాయించు నాగరాజు, బైకాని రాజశేఖర్, కన్వీనర్ కుమార్ పాడ్య, కోశాధికారి మాదారి జనార్ధన్, సహా కోశాధికారి పాడ్య చంటి, ప్రచార కార్యదర్శి భూమ నరేష్, మెడుదుల మమన్ యాదవ్, కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి అరుణ్, జర్పుల పవన్, కోరిక సాయిరామ్ నాయక్, వల్లపు అర్జున్, మీడియా ఇంచార్జి సంఘ రంజిత్, గుగ్గిళ్ల సుజన్ తదితరులను ఎన్నుకున్నారు.

# విద్యార్థులు ఆట పాటల్లో కూడా రాణించాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటల్లో కూడా రాణించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు మండల స్థాయిలో గెలిచిన విద్యార్థులుకు మంచి శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయిలో అత్యధికంగా అవార్డులు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ పోటీలలో గెలవడం ముఖ్యం కాదని పాల్గొనడం ముఖ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.నరసింహ మాట్లాడుతూ క్రీడలతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉత్సాహంగా ఉంటారన్నారు. అనంతరం మండల క్రీడా కార్యదర్శి సంధి కరిత క్రీడాకారులను, అథిదులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై, నోడల్ ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మధు, సీహెచ్ సురేందర్, గౌస్ పాషా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీ రజిత, పీఈటీలు శ్యామ్, కరుణ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, మండలంలోని చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ ల్యాబ్ లను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలలో 12 కంప్యూటర్ ల్యాబ్ లను అందించి 850 మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించేందుకు కృషిచేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశేటికి విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి, ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంట స్రవంతికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి గంట స్రవంతి ఈనెల మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వస్తున్న క్రమంలో మున్సిపల్ కార్యాలయం ముందు తన స్కూటీని మైనర్ పిల్లలు వాహనాన్ని అజాగ్రత్త నడిపి గుద్దడంతో నిండు గర్భిణీ అయిన స్రవంతి భారీ ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చేరింది. బుధవారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఉన్న గంట స్రవంతిని పరామర్శించి ప్రమాదానికి కారణాలు తెలుసుకొని భరోసానిచ్చారు.

# స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని వల్లెంకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు మల్హర్ మండల తాజా మాజీ జడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి సహకారంతో స్కూల్ బ్యాగ్ లను బుధవారం గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విద్యార్థులకు పంపిణీ చేశారు. యూత్ అధ్యక్షుడు సలాది నవీన్, బీసీ సెల్ అధ్యక్షుడు అడప శంకరయ్య, బూత్ అధ్యక్షులు పావిరాల లక్ష్మణ్, బీఎల్ఓలు కటకం శ్రీనివాస్, కొండ సాగర్, మాజీ వార్డు మెంబర్ పవిరాల తిరుమల్, సీనియర్ నాయకులు భూపెల్లి వెంకట స్వామి, వేల్పుల స్వామితో పాటు యువజన నాయకులు ప్రణయ్, ఆశిష్, సింహాద్రి, బన్నీతో పాటు ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ గొప్ప మార్గదర్శకుడు

## డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పరకాల పట్టణంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ పాల్గొని దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారతీయ జనతా పార్టీ ప్రజలలోకి వెళ్లేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయనకు మనం ఇచ్చే గౌరవం ప్రతి ఒక్కరు బూత్ వారీగా 200 పైచిలుకు సభ్యత్వాలను నమోదు చేసి ఆయన ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. అంత్యోదయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఆ మహానుభావుడి ఆశయాలను బీజేపీ ప్రతి కార్యకర్త గుర్తు పెట్టుకొని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, వార్డు సభ్యులు ముత్యాల దేవేందర్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ చౌరస్తాలో..



**వరంగల్ వాయిస్, మడికొండ :** భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మడికొండ చౌరస్తాలో బీజేపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి పాపారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్దే ధ్యేయంగా, ఆధ్యాత్మికతనే ఆలంబనగా, మనిషి మనిషిగా ఎదుగడమే లక్ష్యంగా, ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రబోధించిన మహర్షి, విదేశి విధానాలపై మన దేశం ఆధారపడకుండా స్వదేశీయ భావనలతో స్వాలంబన దిశగా సాగడమే నిజమైన అభివృద్ధి అని సూచించిన మార్గదర్శి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి జిల్లా సభ్యత్వ ఇంచార్జి పొనుగోటి పాపారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బొల్లికొండ వినోద్ కుమార్, 46, 64వ డివిజన్ల అధ్యక్షులు పిట్టల రమేష్, దువ్వ నవీన్, నాయకులు కేటిక సదానందం, కందుకూరి బాలరాజు, కొలిపాక కుమార్ బాబు, వస్కుల మౌళి, నిఖిల్ రావు, మాచర్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తాం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఏకత మానవతా వాదాన్నిఅందించిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహా సంపర్క్ అభియాన్ లో పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ 150వ బూత్ లో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తాం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చరిత్రాత్మక ఓరుగల్లు నగరాన్ని అనేక పథకాల్లో చేర్చింది. దీనికి ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని అన్నారు.

## వికసిత భారత్‌లో భాగస్వామ్యం కావాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో అంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు జన సంఘ్ వ్యవస్థాపకుడు, భారతీయ జనతా పార్టీ మూల పురుషుడు శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, సభ్యత్వ మండల ప్రముఖ్ ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి, సభ్యత్వ మండల సహా ప్రముఖ్ భయ్యా పైడి ఆచార్య, బూత్ అధ్యక్షులు యాద కుమారస్వామి, కొక్కరకొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ మేధావి పండిత్ దీన్ దయాల్



## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశ సేవనే జీవిత పరమావధిగా, తన చివరి క్షణం వరకు దేశం కోసమే పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. వరంగల్ రంగశాయిపేట 42వ డివిజన్, 206వ బూత్ లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో గంట రవికుమార్ ఆయన చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయత, ధర్మం, ధర్మరాజ్యం, అంత్యోదయ భావనలతో, భారతీయ సంస్కృతి పునాదిపై బలమైన, సంపన్నమైన భారత దేశాన్ని నిర్మించడం, ఇది అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం జరగాలనే ఉద్దేశం గల మహనీయుడు, ప్రతి వ్యక్తినీ అభివృద్ధి వైపు, సమృద్ధి వైపు, సంతోషం వైపు తీసుకువెళ్లగల ఉత్తమ సిద్ధాంతం అని నమ్మిన 'ఏకాత్మ మానవ వాదం', మహా తత్త్వవేత్త, రాజకీయ మేధావి, సామాజికవేత్త "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, బీజేపీ నాయకులు బక్కీ రంజిత్ కుమార్, ఆరె కార్తీక్, బూత్ అధ్యక్షులు ధారబోయిన అనిల్, వేణుగోపాల చారి పాల్గొన్నారు.

# భారత దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



## బీజేపీ నేత పెసరు విజయ చందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, దామెర :** తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం దామెర మండలం లాదెళ్ల గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సంబంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తున్నదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే, భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి విజయ్ చందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అంత్యోదయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజ్ , మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, శక్తి కేంద్ర ఇంచార్జి మాందాటి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు డెంగు నవీన్, పిడుగు అనిల్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, వేల్పుల సుధాకర్, మాదాసి చిరంజీవి, రోహిత్, విశ్వంత్, శ్రీనివాస్, గొడిశాల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

# 2028లో రాష్ట్రంలో బీజేపీదే అధికారం

## సభ్యత్వ నమోదుకు భారీ స్పందన



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని కడారి గూడెం, కట్రాల గ్రామాల్లో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సభ్యత్వ సహా ప్రముఖ్ గోలి మధుసూదన్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ దేశానికి రక్ష బీజేపీ అని అన్నారు. భారత ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని, రానున్న స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడమే కాక, రాష్ట్రంలో 2028లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి బూత్‌లో 200 పైగా మందితో సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు విరివిగా వివరించి భారతీయ జనతా పార్టీలో ప్రజలను కుటుంబ సభ్యులుగా చేర్పించాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సభ్యత్వ నియోజకవర్గ ప్రముఖ్ మల్లాడి తిరుపతిరెడ్డి, నియోజకవర్గ సహాప్రముఖ్ జిల్లా కార్యదర్శి జెడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పింగిలి రాజేందర్ రెడ్డి, మండల నాయకులు ఇటికాల ప్రశాంత్, నాంపల్లి కుమార్ రాజా, వడ్డే దేవేందర్, కాసు సాంబరాజు, మీసా బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్. నడికూడ :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా జాతీయ పార్టీ ఆదేశాల మేరకు దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు బుధవారం నడికూడ మండలం రామకృష్ణాపూర్, కంఠాత్మకూర్, ధర్మారం, ముస్తాలపల్లి గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సభ్యత్వం ప్రాముఖ్యత, బీజేపీ దేశం కోసం చేస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసి వారిని భాగస్వామ్యం కావాలని కోరారు. నూతన సభ్యత్వాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల మండల పార్టీ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, మేకల రాజవీరు, నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపోరాట చైతన్య దీప్తి ఆచార్య భద్రూనాయక్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ విశ్వవిద్యాలయంలో క్లర్క్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఆచార్యులుగా సేవలందించి పదవీ విరమణ చేసిన న్యాయపోరాట, చైతన్యదీప్తి ఆచార్య భద్రునాయక్ దళిత, గిరిజన విద్యార్థులకు మార్గదర్శనం చేసిన స్ఫూర్తిప్రదాత అని మాజీ ఎంపీ, కేయూ విశ్రాంతాచార్యులు సీతారాంనాయక్ అన్నారు. బుధవారం హంటర్ రోడ్డులోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం వరంగల్ ప్రాంగణంలో పీఠాధిపతి ప్రొఫెసర్ బాబురావు అధ్యక్షతన ఆచార్య భద్రూనాయక్ సంస్మరణ సభ నిర్వహించారు. సభలో మాజీ సీతారాంనాయక్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి ముఖ్యఅతిథులుగా, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు బి.రమాదేవి, కేయూ ఆచార్యులు వెంకటనారాయణ, కె.విజయబాబు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎన్.సుదర్శన్ లు అతిథులుగా పాల్గొని ఆచార్య భద్రూనాయక్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారాంనాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కోటి మందికిపైగా ఎస్టీ, ఎస్సీలే ఉన్నారని, వారి సంక్షేమానికి పాటు పాడేలా మనం కృషిచేయాలని, బంజార జీవితచరిత్రను బయటికి తీసుకురావాలని భద్రునాయక్ ఆశయాలను బ్రతికించాలని, ఆయన ఆత్మగౌరవంతో పాటు కమ్యూనిటి ఆత్మగౌరవాన్ని కాపాడాలని అన్నారు. ఆచార్య మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యే లక్ష్యంగా ముందుకు సాగి ఆచార్యులుగా ఎదిగిన ఆచార్య భద్రూనాయక్ మహోన్నతమైన వారని అన్నారు. సభాధ్యక్షులు ప్రొఫెసర్ భూక్యబాబురావు. మాట్లాడుతూ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే సిద్ధాంతాలతో ప్రభావితుడై దళిత గిరిజనుల హక్కులకై అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఆధునిక అంబేద్కర్ ఆచార్య భద్రునాయక్ అని పేర్కొన్నారు. స్మారకంగా ఆయన పేరు మీద కేయూలోని ఏదైనా భవనానికి పేరు పెట్టాలని అన్నారు. రమాదేవి మాట్లాడుతూ ప్రజాసంఘాలతో కలిసి న్యాయపోరాట కమిటీ సభ్యులుగా ఉండి దళిత గిరిజన మహిళల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి అని అన్నారు. కేయూ ఆచార్యులు విజయబాబు మాట్లాడుతూ ఆచార్య భద్రూనాయక్కు కృతజ్ఞతాభావం ఎక్కువని, ఆయన సేవలను, జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ఆచార్య వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో జ్యోతిభాపూలేను బయటకు తీసుకువచ్చింది ఆచార్య భద్రునాయక్అని, పూణేకు వెళ్లి పూలేపై పరిశోధనలు చేశారని తెలిపారు. ఎన్. సుదర్శన్ మాట్లాడుతూ భద్రునాయక్ తన మూలాలను మరిపోలేదని, సంక్షేమ హాస్టల్లోనే ఆయన మూలాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆచార్య సారంగపాణి, ఆచార్యఎర్రగట్టుస్వామి, ఆచార్య రవీందర్, వివిధ సంఘాల నాయకులు వల్లంపట్ల నాగేశ్వరరావు, ఎల్లయ్య, రాజ్మొహ్మద్, సదాలక్ష్మి, సుధాకర్, రమేష్, యాదవరెడ్డి, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. శ్రీమంతుల దామోదర్, డా. చూరేపల్లి రవికుమార్, డా. బాసాని సురేష్, సిబ్బంది డా. గంపా సతీష్, పరవస్తు విజయలక్ష్మి, సునంద, ఆంజనేయులు, అశోక్, కస్తూరిబాయి పాల్గొన్నారు.

# జీవో 25ను ఉపసంహరించుకోవాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని ముల్కలపల్లి పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో భోజన సమయంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జీవో 25ను వెంటనే ఉపసంహరించుకోవాలని నినదిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గతంలో 1 నుంచి 10 వరకు ఒక టీచర్, 11 నుంచి 20 కి ఇద్దరు టీచర్లు, 20 నుంచి 40కు ముగ్గురు టీచర్లను, 40-60 వరకు నలుగురు టీచర్లను ఎలా నియమించారో అదేవిధంగా కొనసాగించాలని టీపీటీఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్షుడు వై.సాయిబాబు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రధాన కార్యదర్శి పులరాజు కోరారు. ఈ కార్యక్రమంలో పెనుక స్వామి, సరస్వతీ, అనిత, ఆదిలక్ష్మి, ఉమ, లక్ష్మి, సంతు, షేక్ అలీ పాల్గొన్నారు.

# వైభవంగా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ కమ్యూనిటీ హాల్ లో వరంగల్ జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్ష, కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ రుద్ర పాండు రంగ శాస్త్రి విచ్చేసి వరంగల్ జిల్లా పద్మ బ్రాహ్మణపల్లి సంఘం అధ్యక్షుడిగా గజ్జల ఓంకార్ లింగం శాస్త్రిని నియమించి ఉపాధ్యక్షులుగా మోత్కురు సారంగం శాస్త్రి, రాపల్లి రాజేంద్ర శాస్త్రి, గంటల నాగరాజు శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా కేతన శివకుమార్ శాస్త్రి, భీమా నదుల సాగర్శాస్త్రి, సహాయ కార్యదర్శిగా మార్త సందీప్ శాస్త్రి, పూర్ణ లక్ష్మి శాస్త్రి, కోశాధికారిగా పరిమళ గోపాల్ శాస్త్రి, సహాయ కోశాధికారిగా బడుగు రాజేంద్ర శాస్త్రి, ఆర్గనైజర్లుగా జక్కను మనీ కృష్ణ శాస్త్రి, శ్రీరామ్ మల్లేశ్వర శాస్త్రి, పుష్కర విరసం శాస్త్రి, తదితర కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షుడు వెల్లండి ఓంకారం శాస్త్రి, పెద్దూరు శ్రీనివాస్ శాస్త్రి, రాచర్ల రాశాశ్రీ, క్యాతం సూర్య దత్త శాస్త్రి, తదితర అతిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు నేత గజ్జెల ఓంకార్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

# రోడ్డుపై వాహనాలను అడ్డుకున్న కేసులో కోర్టుకు హాజరు



**వరంగల్ వాయిస్, మడికొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, మడికొండ అంబేద్కర్ సెంటర్ దగ్గర భారీ వాహనాలను రాకుండా మడికొండ ప్రజలంతా కలిసి ఉమ్మడిగా చేసిన నిరసన కార్యక్రమానికి, గతంలో నమోదైన కేసుపై బుధవారం హనుమకొండ జిల్లా కోర్ట్ క మడికొండ గ్రామానికి చెందిన ప్రజలు హాజరయ్యారు. మడికొండ నుంచి ధర్మసాగర్ మండలం వైపు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండడం, అటువైపుగా భారీ వాహనాలు, గ్రానైట్ లారీలు మొరం డంపర్ల రాకపోకల వలన, ఎంతోమంది వాహనాదారులు, కాలి నడకన వెళ్లే ప్రజలు ఆక్సిడెంట్ అయి చనిపోయారు. దీనిని అడ్డుకున్న కేసు విచారణలో భాగంగా కోర్టుకు హాజరైన వారిలో పోనగోటి వెంకట్ రావు, దువ్వ నవీన్, బొల్లికొండ వినోద్ కుమార్, మాచర్ల రంజిత్, వస్కుల మౌలి ఉన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొత్తగా వెలుస్తున్న కాలనీలలో ప్రజలకు మౌలిక సదుపాయం కల్పించుటకు తాను శాయశక్తుల కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. బుధవారం డివిజన్ లోని నల్ల రాళ్ల వద్ద వద్ద గల ప్రజలు కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన సమావేశమై ఈ ప్రాంతాన్ని ప్రగతి నగర్ గా నామకరణం చేసుకున్నారు. కొత్తగా నామకరణం చేసుకున్న ప్రగతినగర్ ను అధికారికంగా ఉండటానికి వరంగల్ మహానగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి దృష్టికి తీసుకొస్తానని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి కొంత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు చొరవ చూపుతానన్నారు. హాజరైన సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య వీరన్న, ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్, కార్యదర్శి బానోత్ వెంకన్న, సహాయ కార్యదర్శి బానోతు భద్రు, కోశాధికారి అన్న శ్రీనివాస్, ఆర్గనైజర్లు సుతారి విజయ్, పత్తిపాక శ్రీను, సభ్యులు కుండె కుమార్ స్వామి, గౌడ రాము, కొండపర్తి విజయ చారి, సిరంశెట్టి రఘు, బాసిత్కర్ సాయికృష్ణ, దాసి రవిచంద్ర, సుతారి భాస్కర్, గుగులోతు సురేష్ ఎన్నికయ్యారు.

# వాగ్దేవిలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే సెలబ్రేషన్స్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రముఖ వాగ్దేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం 2024 కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.మురళి, డీసీఎస్-ఆర్ఎంఓ ఎంజీఎం హాస్పిటల్, వరంగల్, విశిష్ట అతిథిగా డాక్టర్ ఎస్.సనత్ రోషన్, అతిథులుగా నార్ల వేణు, గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్, జె.భిక్షపతి, గ్రేడ్ 2 ఫార్మసిస్ట్, సాయి నిఖిత, గ్రేడ్ 2 ఫార్మసిస్ట్ ఎంజీఎం హాస్పిటల్ వారు విచ్చేశారు. ముఖ్య అతిథి డాక్టర్ కె.మురళి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ డ్రగ్ డిస్కవరీ, క్లినికల్ ఫార్మసీ, డిస్పెన్సింగ్ ఫార్మసీ, ఇండస్ట్రియల్ ఫార్మసీ, హాస్పిటల్ ఫార్మసీ మొదలగు ఫార్మా విభాగాలలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత, ప్రాధాన్యత వెలకట్ట లేనిదని, విద్యార్థులందరూ విద్యార్థి దశ నుంచే ఫార్మసీ రంగంలో అనిర్వచనీయమైన సేవలను అందిస్తూ ఫార్మసీ రీసెర్చ్ కోసం శ్రమిస్తూ ఫార్మసీ రంగాల్లో మెలకువలను సబ్ ప్రమాణంగా నేర్చుకోవాలని, విద్యార్థులను ఫార్మసిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి డాక్టర్ సనత్ రోషన్ మాట్లాడుతూ డాక్టర్లు రోగులకు ప్రాణాలు పోస్తే ఫార్మసిస్టులు మందులకు ప్రాణాలు పోస్తారు. అందుచే ఫార్మసిస్టులు డాక్టర్లు కలిసి పనిచేయాలని, ఎంజీఎం ఫార్మసిస్టుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వై.శ్రవణ్ కుమార్, ఫార్మా డీ హెచ్ఓడీ డాక్టర్ బీఎస్ శరవణభవ, ఫార్మకాలజి హెచ్ఓడీ డాక్టర్ ఈ.వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.కుమారస్వామి, డాక్టర్ సీహెచ్ మహేష్, డాక్టర్ పి.గిరిజ, డాక్టర్ ఎస్.పావని, టి.రజని, డాక్టర్ వి.స్నేహప్రియ, డాక్టర్ సఫియా నసీర్, డాక్టర్ జి.లావణ్య, డాక్టర్ టి.శ్రీ వర్ష, డాక్టర్ ఏ.మకరంద, డాక్టర్ ఏ.మధుసూదన్ అధ్యాపకులు, ఫార్మా డి విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నందుకు కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ డాక్టర్ సీహెచ్ దేవేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వాహిని అభినందించారు.

# పేదల ఇండ్లను కూల్చొద్దు..

## నోటీసులను ఉపసంహరించుకోవాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పేదల ఇండ్లను కూల్చోద్దని, ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను కూల్చోద్దు, ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బుధవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో నిరుపేదలు గుండ్లకుంట కాలనీ, ఆకుల లక్ష్మయ్య నగర్, గోపాలపురంలో 35 సంవత్సరాల నుంచి చిన్న చిన్న ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు. గత ప్రభుత్వాలలోవారికి అన్ని ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. 58 జీవో ప్రకారం పట్టాలు ఇచ్చారు. కరెంటు మీటర్లు వచ్చాయి. ఇంటి నంబర్లు, ఇంటి పన్నులు ఉన్నాయి. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఓటు హక్కు కార్డులు ఉన్నాయి. ఇన్ని ఆధారాలు ఉన్న స్వయాన ముఖ్యమంత్రి పేదల ఇండ్లను కూల్చమని హామీ ఇచ్చిన ఇక్కడి అధికారులు స్పెషల్ ఇంట్రెస్ట్ తో లోతట్టు ప్రాంతమని, చెరువు శిఖమని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ఎంపీ చొరవ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధితుల పక్షాన సీపీఎం నిలబడి మున్సిపాలిటీనీ దిగ్భంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, మచ్చ వెంకన్న, గుడ్ల భిక్షపతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ధనుష్ మూవీలో అర్జున్‌రెడ్డి భామ

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న వన్ ఆఫ్ ది టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్లలో ఒకడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రీసెంట్‌గా రాయన్‌తో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్న ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో నటిస్తోన్న కుబేర షూటింగ్ దశలో ఉంది. ఇక ప్రస్తుతం ఇడ్లీ కడై టైటిల్‌తో రాబోతున్న సినిమా కూడా చేస్తున్నాడు. కాగా ఈ చిత్రంలో అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలినీ పాండే కీలక పాత్రలో నటిస్తున్నట్టు తాజా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే లాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అర్జున్ రెడ్డి భామను ధనుష్ సిల్వర్ స్కీన్‌పై ఎలా ప్రజెంట్ చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ ఇప్పటికే 2 పాటలను కంపోజ్ చేయగా.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.



# ఇద్దరికీ పరీక్షే

మాచో స్టార్ గోపీచంద్ , దర్శకుడు శ్రీను వైట్ల కలయికలో తెరకెక్కుతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ సినిమా 'విశ్వం' ఇటీవల విడుదలైన టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ భారీ బ్జడెట్ మూవీని దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా పతాకాలపై వేణు దోనేపూడి, టీజీ విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో రెండో పాటను తాజాగా విడుదల చేశారు. గోపీచంద్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'విశ్వం'లో ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువకు' అనే పాట చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో అదరగొట్టింది. రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలు పెట్టిన 'విశ్వం' టీం మంగళవారం ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేసింది. 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ ఎమోషన్ తో అద్భుతంగా ఉంది. ఈ హార్ట్ టచింగ్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. సినిమాలో ఉన్న లిరిక్స్ కూడా నెక్ట్స్ లెవెల్ అనేలా ఉన్నాయి. శ్రీ హర్ష ఈమణి ఈ పాటకు లిరిక్స్ రాశారు. ఇక సాహితి చాగంటి వాయిస్ ఈ పాటకు మరో హైలెట్ అని చెప్పొచ్చు. ఇక తాజాగా రిలీజ్ అయిన 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ డాటర్ సెంటిమెంట్ తో వచ్చింది. సాంగ్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేసే విధంగా ఉంది. అయితే పాపతో హీరో గోపీచంద్ కు ఉన్న బాండిరగ్ ని మాత్రం ఈ పాటలో రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు మేకర్స్. కానీ సాంగ్ విన్నాక ఇద్దరి మధ్య ఉండే ఎమోషన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఇప్పుడు వీళ్ళిద్దరి కాంబినేషన్లో వస్తున్న ఫస్ట్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వం'. టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా అక్టోబర్ 11న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. మరి ఈ మూవీతోనైనా వీరిద్దరి ఖాతాలో హిట్ పడుతుందేమో చూడాలి.



# ఫ్యాన్స్ ఎదురుచూపు



సుమారు ఆరేండ్ల తర్వాత జూ. ఎన్టీఆర్ దేవరతో ప్రేక్షకుల ముందుకు వస్తుండడంతో ఈ సినిమా కోసం ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మూవీ ఇటీవల ప్రతి విషయంలో హాట్ టాపిక్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ప్రారంభం నుంచి నెగిటివిటీనే ఎక్కువగా తెచ్చుకున్న ఈ సినిమా.. ట్రైలర్ విడుదలయ్యాక మరింతగా చర్చలకు దారి తీసింది. ఆపై ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా రద్దవడంతో దేవర సినిమాకు ఏదీ కలిసి రావడం లేదని అంతా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ అలాంటి వార్తలన్నింటికి చెక్ పెడుతోంది. అనూహ్యంగా దేవర ఓవర్‌సీస్ బుకింగ్స్ సినీ వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇకపోతే రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రం దేవర సినిమా టికెట్ల అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో సోషల్ మీడియాలో పెద్ద రచ్చే జరుగుతుంది. కొంతమంది బుకింగ్స్ బాగా ఉన్నాయని, అల్రెడీ హౌస్‌ఫుల్స్ అయ్యాయని బుక్ మైషోలో రెండు రోజుల్లో టికెట్లు అమ్ముడై కల్కి బుకింగ్స్‌ను దాటి పోయాయని అంటుండగా.. మరికొంతమందేమో అసలు టికెట్లు తెగట్లేవని, థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ స్కీన్ షాట్లతో పోస్టులు పెడుతూ నెటిజన్ల బుర్రలు పాడయ్యేలా చేస్తున్నారు. వీటిలో ఏది నిజమో ఏది అబద్ధమో తెలియక ఫ్యాన్స్, సినీ లవర్స్ తలలు పట్టుకుంటున్నారు. అయినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం దేవర ఫీవర్ మొదలైంది.

## డ్రగ్స్ రహిత సమాజాం కోసం..

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా థియేటర్లలో విడుదలకు రెడీగా ఉన్న సినిమాలకు సంబంధించి టికెట్ రేట్లు పెంచుకునేందుకు సర్కార్ దగ్గరికి వచ్చే ప్రొడ్యూసర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని షరతులు విధించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఇకపై ప్రతి సినిమాకు ముందు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలనే షరతు పెట్టారు.ఈ నేపథ్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా జూనియర్ ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఎంతో మంది యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ వీడియోను రిలీజ్ చేశాడు.

# మహేశ్‌బాబు గెటప్‌ను రాజమౌళి పట్టించుకోలేదా ?



ఆర్‌ఆర్‌ఆర్ తరువాత రాజమౌళి, హీరో మహేష్‌బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఎప్పట్నుంచో ఈ కాంబినేషన్‌లో సినిమా కోసం ఎదురుచూస్తున్నారు మహేష్ అభిమానులు. ఎట్టకేలకు వారి కోరిక త్వరలోనే తీరబోతుంది. ఈ ఇద్దరి కలయికలో రూపొందనున్న చిత్రం 2025, జనవరిలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంలో ఈ సూపర్‌స్టార్ గుబురు గడ్డం, లాంగ్‌హెయిర్‌తో కనిపించబోతున్నాడు. ఇటీవల పలు వేడుకల్లో మహేష్ ఇదే లుక్‌లో మీడియాలో కనిపించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో రాజమౌళి ఎలాంటి షరతులు విధించలేదని సమాచారం. అయితే హీరో మేకోవర్‌లో ఇది ప్రారంభం మాత్రమేనని, ఇంకా రాజమౌళికి కావాల్సిన మేకోవర్‌లో మహేష్ రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని అంటున్నారు రాజమౌళి సన్నిహితులు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, సెప్టెంబర్ 25, 2024

# విద్యా పర్యవేక్షకులు వస్తున్నారు

- ఎంఎన్ఓలే ఇక రెగ్యూలర్ ఎంఈఓలు
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రంలో ఇక ప్రతి మండలానికి ఒక విద్యాశాఖ అధికారి రానున్నారు. ఇంతకాలం నాలుగైదు మండలాలకు ఒక్కరే ఎంఈఓగా పని చేస్తున్న విధానాన్ని ప్రభుత్వం ఎటుకేలకే స్వస్తి పలికింది. ఈ మేరకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో పాఠశాల విద్యాశాఖ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మండల నోడల్ (ఎంఎన్ఓ) అధికారులుగా ఉన్న సీనియర్ హెచ్ఎంలకే మండల విద్యాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం నిర్ణయంతో దాదాపు 19 ఏళ్లుగా పెండింగ్ లో ఉ న్న వివాదానికి తెరపడినట్లు అయింది. మానుకోట జిల్లాలో 16 మండలాలకు నూతన ఎంఈఓలు తాజాగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఫలితంగా పర్యవేక్షణ మెరుగుపడి విద్యా వ్యవస్థ గాడిలో పడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతోంది.

### 609 మండలాలకు..

రాష్ట్రంలో 632 మండలాలు ఉండగా.. 609 మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జి ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి ఉత్తర్వులిచ్చారు. ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 2005లో చివరిసారిగా ఎంఈఓలుగా పదోన్నతులు ఇచ్చారు. అయితే ఎంఈఓ పోస్టులను పంచాయతీరాజ్ టీచర్లకు బదులు తమకే కేటాయించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అప్పటి నుంచి ఎంఈఓ పదోన్నతులు ఇవ్వలేదు. 2017లో హైకోర్టు రాష్ట్రంలో పంచాయతీరాజ్ టీచర్లకు ఎంఈఓ పోస్టులు ఇవ్వరాదని తీర్పునిచ్చింది. దీంతో అప్పటికే రెగ్యులర్ గా ఉన్న ఎంఈఓలను ఇన్ఛార్జిలుగా ఇతర మండలాల బాధ్యత అప్పగిస్తూ వస్తున్నారు. దాదాపు ఐదు మండలాలకు ఒక్కరే ఎంఈఓలుగా కోనసాగటంలో టీచర్లపై పర్యవేక్షణ కొరవడింది. ముఖ్యంగా సమయపాలన పాటించని కొందరు టీచర్లు అవకాశం అందించనట్టు అయింది. ఉపాధ్యాయులు సమయానికి రాకపోవటంలో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరారు. ఈ కారణంలో అనేక పాఠశాలలు మూతపడ్డాయి.



### సీయం చర్యలు ఫలించేనా..

విద్యాశాఖను తన స్వయంగా పర్యవేక్షిస్తూన్న సీయం రేవంత్ రెడ్డి టీచర్ల పదోన్నతులు,బదిలీ చేసుకుంటు వస్తున్నారు. ఇందులో భాగంగా మండలానికి ఓ ఎంఈఓను కెటాయిస్తున్న ఆర్డర్స్ ఇచ్చారు. దీంతో పాటు గతంలో ఉన్న బయోమెట్రిక్, ఫేస్ రికన్నిషన్ లాంటివి అమలు చేసి, డుమ్మాలు,లేట్ గా వస్తున్న టీచర్ల పై నిబంధనల మేరకు చర్యల తీసుకోవాలని విద్యాకాంతులు సూచిస్తున్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్ల, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు టార్గెట్ ఇస్తు విద్యార్థులను పెంచే యోచన చేయాలి. స్కూల్ లలో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఎమ్మార్వోలు ప్రతి నెల తనిఖీలు నిర్వహించాలి. ఇంతే కాకుండా ఆర్డీఓ, ఆడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారులతో పాఠశాలల్లో తనిఖీలు గత ప్రభుత్వం పట్టించుకోని విద్యావ్యవస్థ గాడిలో పెట్టాలని విద్యాభిమానులు సూచిస్తున్నారు.



# డంపింగ్ యార్డ్ నుంచి రక్షించండి

## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి

**వరంగల్ వాయిస్, మడికొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, మడికొండ గ్రామంలో నెలకొన్న డంపింగ్ యార్డ్ సమస్యపై బుధవారం మడికొండ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు, జిల్లా వడ్డెర సంఘం ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున్ ఆధ్వర్యంలో పలువురు రాష్ట్ర సెక్రటేరియట్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. డంపింగ్ యార్డ్ పొగతో గ్రామస్థులు శ్వాస కోశ వ్యాధులకు గురవుతున్నారని విన్నవించుకున్నారు. మడికొండ గ్రామం చుట్టు పక్కన ఉన్న ఎనిమిది గ్రామాల ప్రజలు, చిన్నపిల్లలు పొగతో ఊపిరాడక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎంతోమంది అధికారులకు, రాజకీయ నాయకులకు తమ బాధలు చెప్పినప్పటికీ పట్టించుకున్న నాధుడే లేడని పేర్కొన్నారు. శీతాకాలంలో ఆరు దాటిందంటూ పొగ దట్టంగా కమ్ముకోవడంతో వాహనదారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగ నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని వేడుకున్నారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో మడికొండ గ్రామ ప్రజలు సారయ్య, రాజు, సురేష్, వీరేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా సిగలో మరో మణిహారం

## నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో ఎక్సలెన్స్ సర్టిఫికేట్

## హర్షం వ్యక్తం చేసిన మేయర్ సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ యూఏ) ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో స్మార్ట్ సిటీ నగరాలకు సంబందించి జరిగిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ఎన్ సి) పోటీల్లో ఇతర నగరాలతో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన టాప్-5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసినట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్ఎన్ సి పోటీల్లో బెంగళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతో వరంగల్ మహా నగరం టాప్-5 లో చోటు దక్కడంపై నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడానికి కృషి చేసిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ మన నగరానికి రావడం మనందరికీ గర్వకారణం అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గతంలో 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక చేయడం జరిగిందని తిరిగి అందులో నుంచి ఫేజ్-1 లో భాగంగా నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ పేరుతో నిధులు అందజేసి నిర్ణీత సమయంలో పార్కులను ఏర్పాటు చేయడానికి పోటీలు నిర్వహించిన నేపథ్యంలో నగర వ్యాప్తంగా ఎంహెచ్ నగర్ లో చిట్టి పార్క్ 56 గంటల్లో రికార్డ్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో పాటు క్రిస్టియన్ కాలనీలో నైనర్హుడ్ పార్క్, కరీమాబాద్ లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సెన్సోరి పార్క్ ఎల్ పీ స్కూల్ లో సైన్స్ పార్క్, అంబేద్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజాలను నిర్దేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్ ను ఎంపిక కమిటీకి పంపించడం జరిగిందన్నారు. వాటిని పరిశీలించిన కమిటీ దేశవ్యాప్తంగా 5 నగరాల్లో బల్దియాకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) ఎంపిక చేసిందని ఫేజ్-2 లో భాగంగా నగరంలో మరికొన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) స్వీకరించినట్లు ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మినీ జాతరను విజయవంతం చేయాలి

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
## అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**వరంగల్ వాయిస్, ములుగు :** వచ్చే ఏడు ఫిబ్రవరి మాసంలో నిర్వహించనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మినీ జాతర పనులు మహా జాతరకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి రానున్న మినీ మేడారం జాతరపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్ జి, సంపత్ రావు (ఇన్చార్జి), ఎండోమెంట్




ఈ ఓ రాజేందర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, పీఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇర్రిగేషన్, ఆర్ డబ్లు , విద్యుత్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళా క్షేత్రానికి చుక్కా సత్తయ్య పేరు పెట్టాలి

## జిల్లా కలెక్టర్ కు ఒగ్గు కళాకారుల వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలో నిర్మించిన కళాక్షేత్రానికి డాక్టర్ చుక్క సత్తయ్య పేరు పెట్టాలని కురుమ సంఘం నాయకులు, ఒగ్గు కళాకారులు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కోరారు. తెలంగాణ కురుమ సంఘం నాయకులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ప్రముఖ ఒగ్గు కళాకారుడు అయిన ఒగ్గు సత్తయ్య పేరును కళా క్షేత్రానికి పెట్టాలని కోరుతూ కలెక్టర్ కు లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ, ఒగ్గు సంఘం అధ్యక్షులు ధర్మయ్య కురుమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఒగ్గు రవి కురుమ, ఉపాధ్యక్షులు ఒగ్గు మధు కురుమ, చుక్కా సత్తయ్య వారసుడు ఒగ్గు ఆంజనేయులు కురుమ, ఉప్పల్ నియోజకవర్గ కురుమ సంఘం



అధ్యక్షులు రేవు కిష్టయ్య కురుమ, చౌదరపల్లి పర్వతాలు కురుమ, ప్రధాన కార్యదర్శి బాల్ద మల్లేశం, జనగాం పట్టణ కురుమ అధ్యక్షులు జూకంటి శ్రీశైలం, మొటె లింగయ్య, మంగ బాలరాజు, రేవెల్లి రామచందర్, బోళ్ల మల్లయ్య, బుగ్గ సత్తయ్య, బడికె శ్రీనివాస్ కురుమ, బీరయ్య, చౌదరపల్లి బిక్షపతి,కరుణాకర్ కురుమ, కడకంచి భాను ప్రసాద్ కురుమ, దూసరి నాగరాజు, ముదిగిరి ఓదెలు, అన్న రాజు, పోతరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com